## కర్నల్ సంతోష్‌బాబు త్యాగం చిరస్మరణీయం

- వాసవీ యూత్ క్లబ్ సభ్యులు


కర్నల్ సంతోష్‌బాబు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వాసవీ యూత్ క్లబ్

కోదాడ టౌన్, జూన్ 15 : దేశం కోసం కర్నల్ సంతోష్‌బాబు చేసిన త్యాగం చిరస్మరణీయం అని వాసవీ యూత్ క్లబ్ సభ్యులు అన్నారు. శనివారం సంతోష్‌బాబు వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్, వాసవీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐవీఓ స్టేట్ కో ఆర్డినేటర్, జిల్లా అధ్యక్షుడు గుండా మధుసూదన్‌రావు, వాసవీ క్లబ్ రీజియన్ చైర్మన్ జగనీ ప్రసాద్, పీఆర్‌ఓ ఎస్.రమేశ్, వై.ఉపేందర్, నాగ సైదులు, వాసవీ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి అనంత చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి వంగవీటి భరత్‌చంద్ర, కె.వెంకన్న, బి.సైదులు, వెంకటలక్ష్మీనారాయణ, అజయ్ పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే లక్ష్య సాధనకు కృషి చేయాలి

- కర్నల్ లక్ష్మారెడ్డి


ఎస్వీ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులతో కర్నల్ లక్ష్మారెడ్డి

సూర్యాపేట అర్బన్, జూన్ 15 : ఎంచుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు విద్యార్థి దశ నుంచే సాధన చేయాలని ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ టి.ఎం.లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఎస్వీ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ.. ఎన్‌సీసీలో శిక్షణ పొందిన విద్యార్థులకు భవిష్యత్‌లో అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు సిద్ధంగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ వి.వెంకటేశులు, శ్రీనివాస్, మాధవరావు, నాయుడు, రాజేశ్వరి, రాము, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాల నిర్మాణానికి స్థల పరిశీలన


పాలకవీడులో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ గోపాల్, ఎంపీడీఓ లక్ష్మి

పాలకవీడు, జూన్ 15 : మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణం కోసం శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను ప్రజా ప్రతినిధులు, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ లక్ష్మి మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఎంపీడీఓ, తాసీల్దార్, పోలీస్ స్టేషన్, వ్యవసాయ శాఖ కార్యాలయాల నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. భవన నిర్మాణాల మంజూరు కోసం అంచనా నివేదికలను ఉన్నతాధికారులకు అందచేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోపాల్, ఎంపీఓ దయాకర్, ఎస్ఐ లక్ష్మీనారాయణ, సర్వేయర్ ఖాజా మెహినుద్దీన్, ఏఈ ప్రదీప్, నాయకులు మోతీలాల్, జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సమస్యలు పరిష్కరించాలి

- సీనియర్ సిటిజన్స్ సంఘం రాష్ట్ర నాయకుడు సీతారామయ్య


ఆర్డీఓ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న సీతారామయ్య

కోదాడ టౌన్, జూన్ 15 : వయోవృద్ధుల సమస్యలు పరిష్కరించాలని సీనియర్ సిటిజన్స్ సంఘం రాష్ట్ర నాయకుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శనివారం ప్రపంచ వయో వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం సందర్భంగా సమస్యలపై ఆర్డీఓ సూర్యనారాయణకు వారి కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. వయో భారంతో వృద్ధులు తమ పనులు తాము చేసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వ అధికారులు వారి సమస్యలపై స్పందించి నిరాదరణకు గురిచేస్తున్న కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి ఆశ్రయం కల్పించాలన్నారు. వైద్యశాలల్లో వయో వృద్ధులను హింసించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు, కోదాడ అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, రంగారావు, జాన్‌షరీఫ్, రుక్ముద్దీన్, జానకిరెడ్డి, హరిబాబు, శోభా, భ్రమరాంబ, మట్టపల్లిరావు, నరసయ్య, రంగారావు పాల్గొన్నారు.

## రఘునాథస్వామి కల్యాణ మహోత్సవం


రఘునాథస్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

అనంతగిరి, జూన్ 15 : మండల కేంద్రంలోని పురాతన రఘునాథస్వామివారి ఆలయంలో శనివారం స్వామివారి మాస కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కొండపల్లి వాసు, కక్కిరేణి రామారావు, ఈఓ శంభిరెడ్డి, ఓరుగంటి రమేశ్, గరిడేపల్లి ఉపేందర్, అర్చకులు రామకృష్ణచార్యులు, రాఘవ చార్యులు, అఖిల్‌కుమార్‌చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**REAL ESTATE**

★హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, కోదాడ పరిసర ప్రాంతాలలో స్థలాలు, పొలాలు, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా & డెవలప్ చేసి ఇవ్వాలన్నా సంప్ర: 9133915599, 7995912999.
NT-16-All

**WANTED**

★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

**గుమస్తాలు, అకౌంటెట్లు కావలెను**

రాంలక్ష్మణ్ పారాబాయిల్డ్ పానగల్ బైపాస్, నల్లగొండ మిల్లులో పనిచేయుటకు అర్హులైన గుమస్తాలు, అకౌంటెంట్లు (పురుషులు, స్త్రీలు) కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్ర।।9912457999, 9848039579, 7842621631.
NLG-

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# పిల్లలందరికీ పుస్తకాలేవి?

- పాఠశాలలకు సరిపడారాని పాఠ్య పుస్తకాలు
- 70 శాతం పుస్తకాలే అందుబాటులోకి
- విద్యార్థులకు తప్పని అవస్థలు



నేరేడుచర్ల, జూన్ 15 : ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థుల పట్ల సర్కారు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నది. పాఠశాలలు పునఃప్రారంభం తర్వాత విద్యార్థులకు పుస్తకాలు అందజేయాల్సి ఉండగా పూర్తి స్థాయిలో అందించలేదు. ఇప్పటి వరకు 70 శాతం మంది విద్యార్థులకు పుస్తకాలు అందుబాటులోకి రాగా 30 శాతం మంది విద్యార్థులు పాఠ్య పుస్తకాలు చేరలేదు. హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 249 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటికి 94,959 పాఠ్య పుస్తకాలు అవసరం కాగా 62,426 మాత్రమే వచ్చాయి. ఇంకా 32,533 రావాల్సి ఉన్నవి.

- ❖ వినూత్న బోధన, అర్హులైన ఉపాధ్యాయులు ఉన్న మాట వాస్తవం. కానీ వారిలో ఎంతమంది చిత్తశుద్ధితో పాఠాలు చెబుతారనేది అందరికీ తెలిసిందే
- ❖ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చాలావాటిలో మరుగుదొడ్లు, తాగునీరు, వంట గదులు, అదనపు తరగతి గదులు, ప్రహరీలు లేవు, ఇన్ని అసౌకర్యాల మధ్య పిల్లలు ఎలా చదువుతారో అధికారులకే తెలియాలి
- ❖ అన్నిటికన్నా ప్రధానమైనది పాఠ్య పుస్తకాలు. అవి లేనిదే ఉపాధ్యాయులు పాఠలు చెప్పలేరు. విద్యార్థులు చదువలేరు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ విద్యా సంవత్సరం అయినా పాఠశాల ప్రారంభంలో పాఠ్య పుస్తకాలు అందుబాటులో ఉంచుతారని అనుకొన్నా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆశలు నిరాశగానే మిగిలిపోయాయి.
- ❖ రాష్ట్రంలోనే అబివృద్ధిపథంలో దూసుకుపోతున్న నియోజకవర్గంగా గుర్తింపు పొందిన హుజూర్‌నగర్ పరిస్థితి మరింత దారుణంగా ఉన్నది. మొత్తం 7 మండలాలకుగాను ఇప్పటివరకు ఏ మండలానికి కూడా పూర్తిస్థాయిలో విద్యార్థులకు సరిపడా పుస్తకాలు రాలేదు.

### అంతంతమాత్రంగా...

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 247 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటికి సంబంధించి 94,959 పాఠ్య పుస్తకాలు అవసరం ఉన్నదని అధికారులు నివేదిక పంపినప్పటికీ విద్యార్థులకు సరిపడా పుస్తకాలను పంపించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. అధికారులు పంపించిన లెక్కలకు అనుగుణంగా పుస్తకాలను పంపించకుండా గతేడాది పాఠశాలలో హాజరు శాతానికి అనుగుణంగా పుస్తకాలను పంపింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు పాఠశాలలకు 65 శాతం పాఠ్య పుస్తకాలను మాత్రమే సరఫరా చేసింది. మిగిలిన పాఠ్య పుస్తకాలు ఎప్పుడు వస్తాయో, విద్యార్థులకు పాఠ్యాంశాలు ఎలా బోధిస్తారోనని తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.

### అవసరమైన మేరకు ప్రతిపాదనలు పంపాం

మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ అవసరమైన పాఠ్య పుస్తకాల వివరాలను జిల్లా విద్యా శాఖకు పంపాం. ప్రస్తుతం మొదటి విడుతలో 70 శాతం పాఠ్య పుస్తకాలు మాత్రమే వచ్చాయి. మిగిలిన 30 శాతం పాఠ్య పుస్తకాలు త్వరలో వస్తాయి. అప్పటి వరకు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాఠ్యంశాలను బోధిస్తాం.

– చత్రూనాయక్, ఎంఈఓ, నేరేడుచర్ల

### మండలాల వారీగా పాఠ్య పుస్తకాల వివరాలు

| మండలం | ప్రభుత్వ పాఠశాలలు | అవసరమైన పుస్తకాలు | వచ్చినవి | రావాల్సినవి |
|---|---|---|---|---|
| నేరేడుచర్ల | 31 | 12,820 | 8,549 | 4,271 |
| పాలకవీడు | 30 | 4,200 | 3647 | 553 |
| గరిడేపల్లి | 58 | 23,754 | 11,850 | 11,904 |
| మఠంపల్లి | 45 | 11,300 | 9,880 | 1,420 |
| మేళచేర్వు | 23 | 11,885 | 7500 | 4,385 |
| హుజూర్‌నగర్ | 36 | 18,000 | 12,000 | 6,000 |
| చింతలపాలెం | 26 | 13,000 | 9,000 | 4,000 |
| మొత్తం | 249 | 94,959 | 62,426 | 32,533 |

## లైంగికదాడి నిందితుడిని కఠినంగా శిక్షించాలి

- పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి రేణుక


మాట్లాడుతున్న పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి రేణుక

బొడ్రాయిబజార్, జూన్ 15 : ఆరేండ్ల చిన్నారిపై లైంగిక దాడి చేసి హత్య చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విక్రమ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా కాట్నాపల్లిలో తల్లిదండ్రులతో నిద్రపోతున్న చిన్నారిపై నిందితుడు అత్యాచారం చేసి హింసించి చంపడం సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నదన్నారు. బాలిక కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. సమావేశంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షురాలు మారం రేణుక, నాయకులు ఐతరాజు పద్మ, కొప్పోజు పద్మ పాల్గొన్నారు.

### రాస్తారోకో..

హుజూర్‌నగర్ : బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని ఉరి తీయాలని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి డిమాండ్ చేశారు. హుజూర్‌నగర్‌లోని ఇందిరా సెంటర్ వద్ద మహిళలతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు సుజాత, రేష్మా, మీరా, సంధ్య, వెంకటమ్మ, లక్ష్మి, తిరుపతమ్మ, కోటేశ్వరమ్మ, వీరకుమారి పాల్గొన్నారు.

## తుంగతుర్తి వారాంతపు సంత వేలంపాట


సంత వేలం నిర్వహిస్తున్న అధికారులు

తుంగతుర్తి, జూన్ 15 : మండల కేంద్రంలోని వారాంతపు సంత వేలపాటను శనివారం నిర్వహించారు. ప్రత్యేక అధికారి చామల రమణారెడ్డి సమక్షంలో గ్రామ కార్యదర్శి భీమారెడ్డి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించగా రూ.7,74,000కు అనంతుల వెంకన్న దక్కించుకున్నాడు. గతేడాది కంటే ఈ సంవత్సరం అదనంగా రూ.1,25,000 వచ్చింది. 2024 జూన్ 15 నుంచి 2025 జూన్ 15 వరకు వేలం హక్కు కొనసాగుతుందని కార్యదర్శి భీమారెడ్డి తెలిపారు.

## చింతలపాలెంలో అరుదైన పక్షి


గుడ్లగూబని పోలిన వింత పక్షి

చింతలపాలెం, జూన్ 15 : మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో శనివారం గుడ్లగూబని పోలిన పక్షి ప్రత్యక్షమైంది. ఈ పక్షిని చూసేందుకు గ్రామస్తులు తరలివెళ్లారు. పక్షి రెక్కలు విరిగి కింద పడడంతో అక్కడ అందుబాటులో ఉన్న బీట్ ఆఫీసర్ అనీల్‌కుమార్ వెటర్నరీ వైద్యుడి వద్దకు తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం ఆ పక్షిని ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారికి అప్పగించారు.

## సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికుల వినతి


మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ కార్మికులు

కోదాడ టౌన్, జూన్ 15 : మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు కార్మికులు శనివారం మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, కమిషనర్ రమాదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. పురపాలక సంఘంలో ఎన్నో ఏండ్లుగా చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నామని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెరుగక దుర్భర జీవితం గడుపుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్లు స్పందిస్తూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కొమ్ము నాగేశ్వర్‌రావు, కార్యదర్శి కుడుముల గోపి, యలమర్తి వెంకటేశ్వర్లు, నాగమణి, ధనమ్మ, బ్రహ్మం, మంగమ్మ, నాగరాజు, లింగమ్మ పాల్గొన్నారు.

## డప్పు సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సాయం

నాగారం, జూన్ 15 : తెలంగాణ ఉద్యమకారుడు, గాయకుడు, మండల కేంద్రానికి చెందిన చిప్పలపలి (డప్పు) సుధాకర్ గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. శనివారం ఎమ్మెల్యే మందుల సామేలు రూ.30 వేలు పంపగా కాంగ్రెస్ నాయకులు మంగదుడ్ల దశరథ, జాజుల వీరయ్య సుధాకర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కొలిపాక సాయికుమార్, మల్సూర్, వెంకటయ్య, అంజయ్య, సైదులు, యాదగిరి, జాజుల పవిత్ర, లింగమల్లు పాల్గొన్నారు.

## రూ.500కే గ్యాస్ సిలిండర్ నేరుగా అందించాలి

- సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు

గరిడేపల్లి, జూన్ 15 : కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.500కే నేరుగా వినియోగదారులకు గ్యాస్ సిలిండర్‌ను అందించాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులు మొత్తం నగదును చెల్లిస్తే సబ్సిడీ బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందని చెప్పడం సరికాదన్నారు. వినియోగదారులకు లాభం చేయాలనుకుంటే ప్రభుత్వం రూ.500కే గ్యాస్ సిలిండర్‌ను నేరుగా వినియోగదారులకే అందించాలన్నారు. అప్పుడే వినియోగాదారులకు న్యా యం చేకూరుతదని పేర్కొన్నారు. సమావేశంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

- సీపీఎం మండల కార్యదర్శి సైదులు

మేళ్లచెర్వు, జూన్ 15 : అర్హులైన వారందరికీ ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ నిత్యావసర ధరలు పెరిగి సామాన్యుడికి పెను భారంగా మారాయని అందోళన వ్యక్తం చేశారు. ఆయన వెంట జానీ, ఎల్లయ్య, సైదులు ఉన్నారు.

## అనాథ అంత్యక్రియలకు ఆర్థిక సాయం

కోదాడ రూరల్, జూలై 15 : మండల పరిధి దొరకుంట గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన పిడుగు వెంకట్‌రెడ్డి శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి నా అనేవారు ఎవరూ లేకపోవడంతో గ్రామానికి చెందిన చౌడం హనుమంతరావు అంత్యక్రియల కోసం రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు. గ్రామానికి చెందిన పత్తిపాక వెంకటేశ్వర్లు, బీమాల బ్రహ్మం, సోందులు తమ వంతు సహకారం అందించారు.

## మట్టపల్లి నృసింహుడి నిత్య కల్యాణం


స్వామి వారి నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, జూన్ 15 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నృసింహుడి నిత్య కల్యాణాన్ని అర్చకులు శనివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేసి పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణ మండపంలో కల్యాణం జరిపించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## రాములమ్మకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నివాళి

నాగారం, జూన్ 15 : ఎంపీపీ కూరం మణీవెంకన్న పెద్ద అత్త రాములమ్మ అనారోగ్యంతో శనివారం మృతిచెందగా ఆమె మృతదేహాన్ని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, గుండగాని అంబయ్యగౌడ్, చిప్పలపల్లి సోమయ్య, ఎలుక సైదులు, ఉప సర్పంచ్ కన్నెబోయిన బద్రి, సుధాకర్, పరశురాములు, మురళి, శివ ఉన్నారు.

### బీఆర్‌ఎస్ నాయకుడికి..

అర్వపల్లి : బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన మచ్చ వెంకన్న అనారోగ్యంతో మృతి చెందాడు. మృతదేహాన్ని జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ దబ్బేటి జ్యోతిరాణి, గ్రామ శాఖ అధ్యక్షుడు కసనబోయిన వెంకన్న, దేవాలయ మాజీ ధర్మకర్త మెండె సురేశ్‌యాదవ్, వేముల గణేశ్, ఉప్పుల లింగరాజు, కాసనబోయిన రాజు, ఈటికాల సాయిలు, బూషిపాక సైదులు, మచ్చ సైదులు, మచ్చ వెంకన్న, ఉప్పుల సుబ్బులు ఉన్నారు.

## లక్ష మంది సభ్యులతో వాసవీ క్లబ్ సేవా కార్యక్రమాలు

- క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్


మంచినీటి ట్యాంకులు అందజేస్తున్న వాసవీ, వనితా క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, జూన్ 15 : జాతీయ, అంతర్జాతీయంగా లక్ష మంది సభ్యులతో వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచర్ల కమలాకర్ తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక శివాలయంలో ఏర్పాటు చేసిన నేరేడుచర్ల వాసవీ, వనితా క్లబ్‌ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవ సేవే లక్ష్యంగా సమాజంలో అట్టడుగు వర్గాల వారిని గుర్తించి ఆర్థిక చేయూత అందించడమే లక్ష్యంగా వాసవీ క్లబ్ శాఖోపశాఖలుగా విస్తరించి లక్షలాది మంది సభ్యులకు వేల కోట్ల రూపాయలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు వాసవీ, వనితా నూతన అధ్యక్షులుగా గెల్లి లక్ష్మీనరసింహారావు, గెల్లి లక్ష్మీప్రసన్న, ప్రధాన కార్యదర్శులుగా జూలూరు అశోక్, చెరుకు కవిత, కోశాధికారులు తాళ్లూరి శ్రీనివాస్, గరిణె జ్యోతితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఐఈసీ కీర్తన ఆధ్వర్యంలో డాన్ టూ డెస్క్ పేరుతో రూ.80 వేల విలువ గల వాటర్ ట్యాంకులను, వీధి వ్యాపారులకు గొడుగులు, నిరుపేద వృద్ధులకు చేతి కర్రలు, విద్యార్థిని, విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఉత్తమ సేవలందించిన పలువురు పోలీస్ కానిస్టేబుళ్లకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గెల్లి కృష్ణవేణి, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ గరిణె అరుణ, డిస్ట్రిక్ట్ పీఆర్‌ఓ రాయపూడి భవాని, డిస్ట్రిక్ జాయింట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, క్యాబినెట్ సెక్రటరీ వంగవేటి రమేశ్, కలకోట లక్ష్మయ్య, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి పబ్బతి వేణుమాదవ్, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, సోమప్ప దేవాలయ చైర్మన్ చిత్తనూరు సత్యానారాయణ, వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాస్‌రావు, మురారిశెట్టి రమేశ్, నటరాజ్, శ్రీనివాస్‌రావు, తడకమల్ల పరమేశం, నీలా రామ్మూర్తి, సత్యనారాయణ, చిన్న శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వరావు


శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వరావు

కోదాడ రూరల్, జూన్ 15 : అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం పట్టణ వర్తక సంఘం భవనంలో నిర్వహించిన సీపీఎం కోదాడ నియోజవర్గస్థాయి రాజకీయ శిక్షణా తరగతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో దొపిడీ, పీడన ఉన్నంత కాలం కమ్యూనిజం ఉంటుందన్నారు. అనంతరం ప్రపంచ కమ్యూనిస్ట్ చరిత్రను జిల్లా కార్యవర్గ సభ్యుడు కోలిశెట్టి యాదగిరి వివరించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మిట్టపల్లి ముత్యాలు, సైదులు, జుట్టుకొండ బసవయ్య, జె.నరసింహారావు, సూర్యనారాయణ, బ్రహ్మయ్య, కుక్కడపు నళిని, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ సూర్యం

కోదాడ రూరల్, జూన్ 15 : పంట ఎరువుల వినియోగంపై మండలంలోని కాపుగల్లు పీఏసీఎస్ ఆవరణలో రైతులకు శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ నంబూర సూర్యం, ఏఈఓ మహేశ్ ఎరువుల వినియోగం, వాటి ఫలితాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో ఫేర్‌వెల్ పార్టీ


వీడ్కోలు సమావేశంలో కిట్స్ కళాశాల విద్యార్థినులు

కోదాడ టౌన్, జూన్ 15 : కోదాడ పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం థర్డ్ ఇయర్ విద్యార్థినీలకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.గాంధీ మాట్లాడుతూ.. విద్యార్థినీలు భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుని వాటికి అనుగుణంగా సంసిద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అకాడమీ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వర్‌రావు, అకాడమీ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్.నాగార్జున రావు, ఏఓ కృష్ణారావు, సీఎస్‌ఈ హెచ్‌ఓడీ స్రవంతి, బాలాజీ, దేవి, అరుణ, ప్రత్యూష పాల్గొన్నారు.